KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక

## అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |


ఆదివారం 19 ఏప్రిల్ 2026 పేజీలు : 8



## కూలిన నేతల ఆశా సౌధాలు..!!

# వ్యూహం మార్చుకొంటోన్న పార్టీలు

- నియోజకవర్గాల పునర్విభజనకు బ్రేక్
- ఔత్సాహిక యువతలో నిరాశ
- ప్రస్తుతమున్న నియోజకవర్గాల యధాస్థితి
- టిడిపిలో కొత్త నాయకత్వంపై కోటి ఆశలు
- నేనే ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానన్న వారికి జెలక్
- కూటమి ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో పోరాటానికి సిద్ధం
- క్షేత్ర స్థాయిలో దూకుడు పెంచాలని జనసేన అధినేత ఆదేశాలు
- పునర్విభజన బ్రేక్‌తో వ్యూహం మార్చుకుంటోన్న పార్టీలు




**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)**

నేతల ఆశా సౌధాలు కూలిపోయాయి. పునర్విభజనతో తమ రాజకీయ సౌధాలు నిర్మించుకోవాలనుకున్న యువనేతలు కళ సౌధాలు కూలిపోయాయి. రాజకీయ పార్టీల కుటిల రాజకీయాలు పునర్విభజన, మహిళా బిల్లు పార్లమెంట్‌లో పాసుకాకుండా ఎవరి నాటకం వారు ఆడారు. దక్షణాధి రాష్ట్రా అవసరం లేకుండా వ్యూహాత్మకంగా ఉత్తర భారాతానికి లాభం చేకూర్చుకోవాలన్న బిజేపి ప్రయత్నాలను వ్యూహాత్మకంగా అడ్డుకున్నాయి. ఈనేపథ్యంలో బిల్లు పాసయితే 2029 ఎన్నికల రణరంగంలో తాము కూడా ఉండాలనుకున్న యువనేతల ఆశలకు కళ్ళెం పడినట్లుగా భావిస్తున్నారు. దీంతో అనేక మంది నిరాశకు లోనయ్యారు. బిల్లు పాసయితే ఆంధ్రప్రదేశ్‌కు ఎంపి స్థానాలు 13, అసెంబ్లీ స్థానాలు 88 పెరుగుతాయి. వీటిని పరిగణలోకి తీసుకుని అనేక మంది పార్టీల ద్వితీయశ్రేణి నేతలు ఔత్సాహిక యువత సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారు. పార్టీలు సైతం అర్ధ,అంగ బలం ఉన్న యువతను రంగంలోకి దించి గెలుపు బాట వేసుకోవాలని భావించాయి. పునర్విభజన చట్టం పాసయితే ఎక్కువ ఓటర్లు ఉన్న నియోజవకవర్గాలను రెండుగా చేయాల్సి ఉంది. ఇది తెలిసిన అనేక మంది నేతలు తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్న ఉత్సుకతను చూపించారు. ఇప్పటికే అనేక మంది అనునాయులను రంగంలోకి దించారు. పునర్విభన చట్టం ఏ విధంగా నైనా పాస్ అవుతుందన్న నమ్మకంతో ఉన్న అనేక మంది నేతలకు చట్ట వీగిపోవడంతో అప్పటి వరకు కళలో కట్టుకున్న ఆశా సౌధాలు ఒక్క సారిగా కూలి పోయాయి.

**టిడిపిలో కొత్త నాయకత్వంపై కోటి ఆశలు:** పునర్విభన చట్టం ఒక రోజు ఉందనగా టిడిపి వ్యూహాత్మకంగా పార్టీ కమిటీలను ప్రకటించింది. మంత్రి నారా లోకేస్‌ను జాతీయ వర్కింగ్ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈనేపథ్యంలో పునర్విభజన కారణంగా సీట్లు పెరుగుతున్నాయి. లోకేష్ పార్టీలో కీలక భూమిక పోషించబోతున్నఆరు. ఈతరుణంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో లోకేష్ చెప్పిన వారికే సీట్లు ఉంటాయన్న భావనకు టిడిపి నేతలు వాచ్చారు. అభ్యర్ధులఎంపికలో 40 శాతం మంది యువతకు సీట్లు ఇవ్వాలని లోకేష్ భావిస్తారు. ఈ నేపధ్యంలో తనకు సీటు వచ్చే అవకాశం ఉందని పలువురు భావించారు. అయినప్పటికీ తమకు న్యాయం చేస్తారన్న భావనతో టిడిపి ద్వితీయశ్రేణి నేతలు ఉన్నారు. కనీసం స్థానిక సంస్థల ఎన్నికలలోనైనా తమకు అవకాశం కల్పిస్తారన్న నమ్మకంతో కొందరు నేతలు ఉన్నారు.



మిగతా 2



## మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- 113 ఉచిత 5+ ఆండ్రాయిడ్ ఫోన్లు వివోఏ లకు పంపిణీ
- సెల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**పల్నాడు,ఏప్రిల్ 18, (మనసులో మాట):** నరసరావుపేట నియోజకవర్గంలోని నరసరావుపేట,రొంపిచర్ల మండలాలకు గ్రామ సమాఖ్య సహాయకులకు 113 ఉచిత 5జి ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. నరసరావుపేట మండలం 68, రొంపిచర్ల మండలం 45 స్థానిక గుంటూరు - మిగతా వార్త 2లో

### స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

## రాష్ట్ర అభివృద్ధికి కీలకం



**పల్నాడు, ఏప్రిల్ 18, (మనసులో మాట):** స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్లలో విస్తృత శుభ్రత కార్యక్రమాలు పల్నాడు జిల్లా పోలీసులు చేపట్టారు .పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి పోలీస్ స్టేషన్లలోని గదులు, టేబుళ్లు,ర్యాకులు, రికార్డులు, ఇతర సామగ్రిని శుభ్రపరిచారు. అదేవిధంగా స్టేషన్ పరిసరాలను స్వచ్ఛంగా ఉంచేందుకు ఊడ్చి పరిశుభ్రత పనులు చేపట్టారు. అదనంగా పాత రికార్డులను క్రమబద్ధీకరించడం, అవసరం లేని వ్యర్థ పదార్థాలను తొలగించడం, ఫైల్స్‌ను సక్రమంగా అమర్చడం వంటి చర్యలు చేపట్టారు. పోలీస్ స్టేషన్లలో శుభ్రతతో పాటు భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం కోసం ఎలక్ట్రికల్ వ్యవస్థలు, ఫైర్ సేఫ్టీ పరికరాలను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పరిశుభ్రమైన వాతావరణం పని సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్లు ప్రజలు నిత్యం సందర్శించే ప్రదేశాలు కావున వాటిని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధికి కీలకమని,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించడంలో పోలీస్ శాఖ సైతం చురుకుగా పాల్గొంటుందని, భవిష్యత్తులో శుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తూ,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం,హరిత కార్యక్రమాలను ప్రోత్సహించడం వంటి చర్యలను కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని,పరిశుభ్రతపై తమ కట్టుబాటును చాటుకున్నారు.



### రాజకీయ ప్రయోజనం పొందాలని మహిళా బిల్లును డి లిమిటేషన్ బిల్లుతో లింకు పెట్టడం ఎన్డీఏ కూటమికి

## చెంపపెట్టు

**పల్నాడు, ఏప్రిల్ 18,( మనసులో మాట):** మహిళా బిల్లును డీ లిమిటేషన్ బిల్లుతో లింకుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్న ఎన్డీఏ కుటమికి చెంపపెట్టు లాంటిదని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. శనివారం చిలకలూరిపేట - మిగతా వార్త 2లో

# 12వ పిఆర్సీ కమీషన్ నియమించాలి

## - ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు డిమాండ్

**పల్నాడు, ఏప్రిల్ 18, (మనసులో మాట):** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం జిల్లా కేంద్రాల వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట లోని ధర్నా చౌక్ వద్ద జిల్లా అధ్యక్షులు కే ఎస్ కే షరీఫా అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగినది.ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సీ ఇస్తానని, పెండింగ్ బకాయిలు చెల్లిస్తానని, సమయానికి కరువు భత్యం విడుదల చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు.జులై 2023 నుండి 12వ పిఆర్సీ అమలు కావలసి ఉండగా గడువు ముగిసి 32 నెలల దాటిన నేటికీ కనీసం పిఆర్సీ కమిషన్ను కూడా నియమించకుండా ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని వెంటనే 12వ పిఆర్సీ కమిషన్ను నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు పై ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామని ప్రతిపక్ష నాయకుడి హోదాలో చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండు



సంవత్సరాలు కావస్తున్నా ముఖ్యమంత్రి హోదాలో సిపిఎస్ రద్దు పై మాట్లాడకపోవడం సిపిఎస్ ఉద్యోగులను దగా చేయడమే అవుతుందన్నారు. ధరల ఇండెక్స్ ప్రకారం ఆరు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే తమాషా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యాన్ని విడుదల చేయాలి. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక ఫెన్షనర్లను ప్రజల్లో భాగంగా చూడాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల ఉండాలని , గత ప్రభుత్వం నిర్మించిన పేదల కాలనీలలో ఈ ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్ళ సముదాయాలలో కిలోమీటర్ పరిధిలో ప్రాథమిక పాఠశాలు లేని చోట వెంటనే ప్రభుత్వం నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పల్నాడు జిల్లా అధ్యక్షులు కేఎస్ కే షరీఫా మాట్లాడుతూ డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు మెమో నంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ వర్తింపజేయాలని, టెట్ నుండి ఇన్ సర్వీస్ టీచర్లను మినహాయించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బాళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలల పిల్లలకి మాత్రమే వర్తింపజేయాలని, సబ్జెక్ట్ టీచర్ల కొరతను అధిగమించుటకు నెలవారి పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయులకు యాపుల భారాన్ని తగ్గించి బోధనకే పరిమితం చేయాలని, కేజీబీవీ టీచర్లకు ఎం టి ఎస్ వర్తింపచేయాలని, పి.ఎస్ హెచ్ఎం పోస్టులను ఎస్ జి టి లకు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించి ఖాళీలను భర్తీ చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 43 డిమాండ్లతో కూడిన మెమోరండం సమర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు కృష్ణారావు, ఇబ్రహీం, ప్రజా మూర్తి, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, శివానంద కుమార్, మీసాల గోపి,రాష్ట్ర కౌన్సిలర్లు వివి రవికుమార్ సువర్ణ, వివిధ మండలాల నుండి ఏపీటీఎఫ్ నాయకులు కార్యకర్తలు 80 మంది పాల్గొన్నారు.



## ఎక్సైజ్ శాఖ కార్యాలయం లో

# స్వచ్ఛ ఆంధ్ర

**గురజాల, ఏప్రిల్ 18 (మనసులో మాట ):** గురజాల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో శనివారం అధికారులు, సిబ్బంది "స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమం నిర్వహించారు.కార్యాలయ ప్రాంగణం లో వున్న కంప చెట్లు మరియు చెత్త తీసివేసి, శుభ్రం చేశారు.ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రం గా వుంచుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ సి ఐ బుజ్జి బాబు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కూలిన నేతల ఆశా సౌధాలు..!!

## వ్యూహం మార్చుకొంటోన్న పార్టీలు

- మొదటి పేజీ తరువాయి

**నేనే పోటీ చేస్తా అనుకున్న వారికి జెలక్:**

పునర్విభజన జరిగితే ఆయా నియోజవర్గాలలో నేనే పోటీ చేస్తానని ముందుకు వచ్చిన వారికి పునర్విభజన చట్టం వీటిపోవడం వారి ఆశలకు జెలక్ ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ముఖ్యంగా కొందరు ఇక ఎమ్మెల్యేలతో మనకేమి పని అనుకుని ముందుకు వచ్చినవారు ఇప్పుడు ఆయన దగ్గరకు ఎలా వెళ్ళాలన్న సంశయంతో ఉన్నారు. ఇలాంటి వారు శ్రీకాకుళం నుంచి కడప వరకు ఉన్నారు. అన్నీ పార్టీల నుంచి సుమారు 500 నుంచి వెయ్యి మంది వరకు పోటీ చేయాలని ముందుకు వచ్చిన నాయకులు అనేకమంది ఉన్నారు.

**కూటమి ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో పోరాటం చేయాలని నిర్ణయం:**

రానున్న కాలం మనదే అన్న భావనతో ముందుకు వెళ్ళాని వైసిపి అధిష్టానం ఇప్పటికే పిలుపునిచ్చింది. రాజధాని దగ్గరనుంచి అనేక అంశాలలో ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతోన్న వైసిపి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకొంటోంది. నియోజకవర్గఆల పెంపుతో వైసిపి గ్రాఫ్ పెరిగే అవకాశం ఉందని భావించిన వైసిపి యువనేతలకు నిరాశే మిగిలింది. అయినప్పటికీ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి మీద ఉన్న నమ్మకంతో పార్టీ అధికారంలోకి రాగానే ఏదో ఒక పదవి ఇస్తారన్న నమ్మకంతో పనిచేయాలని నిర్ణయించుకున్నారు. పార్టీ ఆదేశం మేరకు కూటమి ప్రభుత్వంపై పోరు సల్పాలని ద్వితీయశ్రేణి నేతలు భావిస్తున్నారు.

**వ్యూహం మార్చుకొంటోన్న పార్టీలు:**

పునర్విభన ప్రక్రియ ఆగిపోవడంతో రాజకీయంగా పార్టీలు వ్యూహాలు మార్చుకుంటున్నాయి. పునర్విభజన కారణంగా సీట్లు పెరుగుతాయని భావించిన నేతలు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయాలని ఉవ్విళ్లు ఊరారు. దీంతో కొందరు అక్కడి స్థానిక ఎమ్మెల్యేలకు దూరంగా జరిగిగారు. దీంతో పార్టీ దెబ్బతింటుందని భావించిన పార్టీలు వారందని మళ్లీ పార్టీలులో చురుకుగా పనిచేసే విధంగా సంబంధిత ఎమ్మెల్యేలకు చూడాలని ఆదేశాలు వచ్చాయి. ఆ మేరకు వారు కూడా ద్వితీయశ్రేణి నాయకులకు భరోసా ఇస్తున్నారు.మొత్తం మీద పునర్విభజన చట్టం అనేక మందిని నిరాశకు గురయ్యేటట్లు చేసిందని చెప్పవచ్చు.

# గురజాల ను పార్లమెంట్ నియోజకవర్గ (లోక్ సభ ) కేంద్రం గా ప్రకటించాలి

**గురజాల,ఏప్రిల్18(మనసులో మాట ):** రెవిన్యూ డివిజన్ కేంద్రం అయిన గురజాల ను పార్లమెంట్ నియోజకవర్గ (లోక్ సభ ) కేంద్రం గా ప్రకటించాలి అని న్యాయవాదులు, వివిధ పార్టీ నాయకులు సూచనలు చేశారు.ఈ సందర్బంగా వారు ప్ల కార్డులతో నినాదాలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వెనుక బడిన గురజాల ను ప్రస్తుతం జరుగుతున్న నియోజకవర్గాల విస్తరణ లో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గం (లోక్ సభ ) కేంద్రం గా ప్రకటిస్తే కొంత అభివృద్ధి జరగడానికి అవకాశం ఉన్నందున ఈ ఆలోచన ను ప్రభుత్వం పరిశీలన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో గురజాల మున్సిపల్ చైర్మన్ బడే జానీ, న్యాయ వాదులు నాగార్జున, కనకం ఆది నారాయణ ఇతర న్యాయవాదులు, నాయకులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ టిడిపి కార్యకర్త మృతి

## పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**పల్నాడు ,ఏప్రిల్ 18 , (మనసులో మాట):** నరసరావుపేట ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గొట్టిపాటి రామాంజనేయులు భౌతికకాయాన్ని శనివారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందు బాబు సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గొట్టిపాటి రామాంజనేయులు యల్లమంద గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా పనిచేశారు. ఆయన ప్రమాదం వల్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనకు సంబంధించి స్థానికులు దుఃఖం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ రామాంజనేయులు పార్టీకి అంకితభావంతో సేవ చేశారని, ఆయన మరణం పార్టీ కి తీరని లోటు అని అన్నారు. కుటుంబం ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజకీయ ప్రయోజనం పొందాలని మహిళా బిల్లును డి లిమిటేషన్ బిల్లుతో లింకు పెట్టడం ఎన్డీఏ కూటమికి చెంపపెట్టు

- మొదటి పేజీ తరువాయి సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ కోసం దశాబ్దాల తరబడి ఎదురుచూస్తున్న బిల్లును, నియోజవర్గాల పునర్విభజన కోసం డీలిమిటేషన్ బిల్లుతో లింకు పెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని ఎన్డీఏ కూటమి చేసిన ప్రయత్నాలను ప్రతిపక్షాలు అడ్డుకోవడం జరిగిందన్నారు.

మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్ల కోసం అనేక దశాబ్దాలుగా ఆందోళన జరుగుతున్నాయి. బిజెపి బలంగా ఉన్న సందర్భంలో మౌనంగా ఉండి నేడు తన రాజకీయ ప్రయోజనం కోసం దక్షిణాది రాష్ట్రాలకి అన్యాయం చేసే డీలిమిటేషన్ బిల్లుని దీనితో లింకు చేయడం వలన ప్రతిపక్షాలు వ్యతిరేకించడం జరిగిందన్నారు.

మహిళా బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టమని ప్రతిపక్షాలు ప్రయత్నం చేసిన ఎన్డీఏ కూటమి పెడచెవిన పెట్టిందన్నారు.. చివరికి ఓటమికి లోనైంది.అన్ని వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న ఎన్డీఏ కూటమికి ఈ ఓటమి ఒక హెచ్చరిక లాంటిదన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా కేవలం ఉత్తర భారత దేశంలో కొన్ని ప్రాంతాలు కొంతమంది వ్యక్తులకి ప్రాధాన్యత ఇవ్వటం, బడ్జెట్లో సైతం దక్షిణాది రాష్ట్రాలకి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకి సక్రమంగా నిధులు కేటాయించకుండా చేయడమే కాక నేడు పార్లమెంట్లో

డిలిమిటేషన్ సందర్భంగా బిల్లులో ప్రస్తావించకుండా ఓవరాల్ గా ఉన్న సీట్లలో 50 శాతం పెంచుకోమని చెప్పడం మోసం చేయుటమే కాదా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్లో అధికార, ప్రతిపక్షం బిజెపికి మద్దతు ప్రకటించి, రాష్ట్ర ప్రయోజనాలకు బంగం కల్పించారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలు చేయవలసిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

# మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మొదటి పేజీ తరువాయి రోడ్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన వెలుగు కార్యక్రమం గ్రామీణ అభివృద్ధిలో ఎంతో శక్తివంతంగా పని చేసిందన్నారు. మహిళా ఆర్థిక స్వావలంబనకు ఇది బలమైన మార్గం అయిందన్నారు. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 8.5 లక్షల స్వయం సహాయక సంఘాలు ఏర్పడి, 89 లక్షల మహిళలు సభ్యులుగా చేరారు. వీరి సమిష్టి పొదుపు రూ.14,500 కోట్లకు చేరుకుంది. కార్పస్ ఫండ్ రూ.16,941.95 కోట్లు, స్త్రీనిధి ద్వారా జీవనోపాధి రుణాలు రూ.21,123.71 కోట్లు విడుదల అయ్యాయి. ఇది దేశంలోని మొత్తం ఎస్ హెచ్ జి ఫైనాన్సింగ్‌లో 36% వాటా ఉందని ఆంధ్రప్రదేశ్ సామాజిక-ఆర్థిక సర్వే 2024-25 స్పష్టం చేసిందని తెలిపారు. వెలుగు ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం గ్రామీణ పేదరిక నిర్మూలన మరియు మహిళా సాధికారత. ప్రతి పేద కుటుంబం సంవత్సరానికి కనీసం రూ.1,00,000 ఆదాయం సాధించేలా మానవ అభివృద్ధి సూచికలు మెరుగుపరచడమే దీని లక్ష్యం. గ్రామ సమాఖ్యల ద్వారా మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సాధికారులవుతున్నారు. గత ప్రభుత్వం వివో ఏ లకు మూడు సంవత్సరాల కాలపరిమితి విధించి వారి సేవలను అస్థిరం చేసింది. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ కాలపరిమితిని పూర్తిగా రద్దు చేసి, పనితీరు ఆధారంగా వారు నిరంతరం కొనసాగేలా చర్యలు తీసుకుందన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వివో ఏలు , గ్రామ సమాఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఉచిత ఫోన్లు అందుకున్న వివో ఏలు తమ పనితీరు మరింత సమర్థవంతంగా చేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని సంతోషం వ్యక్తం చేశారు.